# పాపం నరసింహులు మామయ్య!

—కొడిమెల శ్రీరామమూర్తి

"**నరసింహులు** మామయ్య పెళ్ళి చేసుకుంటున్నాడ్రా, రామూ!" అమ్మ చెప్పింది చిరునవ్వుతో.

నేను ఆశ్చర్యపోయాను. ఆ స్థితిని తట్టుకునే సరికి కొంచెంసేపు పట్టింది.

"నిజమేనా?!" నమ్మలేక అడిగాను అమ్మను.

"నిజమేనట ... ప్రొద్దుట మీ నాన్నగారికి ఎవరో చెప్పారు."

నమ్మాను. నాకు చాలా చిత్రంగా ఉంది. నరసింహులు అనబడే మా మామయ్య పెళ్ళి చేసుకోబోతున్నాడనేది సాధారణమైన వార్త కాదు— బాక్స్ కట్టి పత్రికల్లో ప్రకటించవలసిన వార్త!

హేళనగా అంది అమ్మ: "మూడు సంవత్సరాలు సాముచేసి, మూలనున్న ముసలమ్మ కాళ్ళు విరక్కొట్టాడట — వెనకటికో ప్రబుద్ధుడు! అలా ఉంది నరసింహులు తంతు ... వితంతువును ఎవరైనో చేసుకుంటున్నాడట!"

మరొక మారు ఆశ్చర్య పడడమే నా వంతయింది. కళ్ళప్పగించి అలా అమ్మ మొహంలోకి చూశాను.

"అలా చూస్తావేంరా, రామూ? నేను చెప్పిందంతా నిజమే" అంది.

నేను మవునంగా కుర్చీలో కూలబడ్డాను. వంటింట్లో పని చూసుకోవడానికి వెళ్ళింది అమ్మ. నాలో ఆలోచనలు ముసురుకున్నాయి. నరసింహులు మామయ్య నా కన్న రెండు సంవత్సరాలు పెద్దవాడు. మంచి అందగాడు. అయిదడుగుల పదంగుళాల పొడవుతో, దానికి తగ్గ శరీరంతో నవనవ లాడుతూ ఉంటాడు. చూపరులను ఇట్టే ఆకర్షించుకోగలడు. పెద్ద కళ్ళు, ఉంగరాలు తిరిగిన జుత్తు, వెడల్పుగా ఉండే నుదురు—అతని అందాన్ని ఉద్దీపింప జేస్తాయి. దేవుడు — మామయ్యకు వాక్చాతుర్యాన్ని అదనపు వరంగా ఇచ్చాడు. ఎవరినైనా సరే మాటలతో బోల్తా కొట్టించడంలో నరసింహులు అఖండుడు. ఉమర్ ఖయామ్ సిద్ధాంతాల్ని బాగా ఒంటబట్టించుకున్నాడు. సుఖాలలో ఓలలాడడమే నరసింహులు జీవితాశయం. యవ్వనం మావాణ్ణి వరించిన కొద్ది కాలానికే, మా వాడు యువ్వనవతుల్ని వరించడం, తద్వారా తరించడం మొదలు పెట్టాడు. కొండొకచో దేహశుద్ధి కూడా జరిగినట్లు వదంతులు లేకపోలేదు.

ఏది ఏమైనా మా నరసింహులు గ్రంథసాంగుడు. గొప్ప ఎడ్వెంచర్లు చేసిన వాడు. చేశానని చెప్పుకొనే వాడు. మామయ్యకు పెళ్ళంటే ఇష్టం లేదు. పెళ్ళామనేది జీవితానికో గుదిబండ అని వాడి తాత్పర్యం. అందుకే తనకోసం వచ్చిన పెద్ద సంబంధాల్ని తిరక్కొట్టేశాడు. బోలెడు కట్నం ఇస్తామని వాళ్ళన్నా కూడా వీడు వినిపించుకోలేదు. వాడంటాడూ —

"నేనొక ప్రత్యేకమైన మనిషిని. ఎవరికీ లేని అనేకమైన ప్రత్యేకతలు నాకు ఉన్నాయి. అందరిలాగా నేను పెళ్ళిచేసుకోను. సారంలేని సంసారం అంటే నాకు మోజులేదు. నేను స్వేచ్ఛా జీవిని. నా ఇష్టం వచ్చినట్టు విహరిస్తాను" అని.

నిజానికి వాడికి ఏ అడ్డూ ఆపూ లేదు. ఒక్కడే కొడుకు కదా అని గారాబంగా పెంచినందుకు ఏకు మేకై కూర్చున్నాడు. సదరు నరసింహులు తరుచూ నాతో అంటూ ఉంటాడు—

"ఒరేయ్! నాకు ఎదురనేది లేదురా. మనం గాలం వేశామంటే చేప పడవలసిందే!" అని.

"అదేదో పిచ్చి చేప అయి ఉంటుంది — అందుకే నీ గాలానికి చిక్కింది!"

"నీకేం తెలుసురా నా తడాఖా? కొమ్ములు తిరిగిన పెద్ద చేపలే నా చేత చిక్కాయి." ఉక్రోషంగా అనేవాడు.

"మరీ బడాయిలు పోకు. కాకపోతే చేపలకు కొమ్ములు తిరగడ మేమిటోయ్?"

"సంతోషించాంలే — ఎలాగైతేనేం ఒక మాట పట్టుకున్నావ్... ఆఁ — ఇంతకీ ఏం చెపుతున్నాను?"

"నువ్వేమీ చెప్పడం లేదు. సొరకాయలు కోస్తున్నావ్!" అన్నాను.

"ఛట్! కావాలంటే నీకు రుజువులు చూపిస్తాను. మా ఊళ్ళో కరణంగారి అమ్మాయికోసం హేమాహేమీలు పోటాపోటీలు పడ్డారు. ఆ అమ్మాయి ముందు రంభా, మేనకా, ఊర్వశీ నిలవలేరు."

"ఓహో హో! నీకు నచ్చే అమ్మాయిల సంగతి వేరే చెప్పాలా? పగలు చూస్తే రాత్రి కలలోకి వస్తారు."

"ఛట్! విను. నీకేం తెలుసు సౌందర్యం గురించి? ఆ అమ్మాయికోసం నేను కూడా ప్రయత్నం చేశాను. తతిమ్మా వాళ్ళందరూ డంగైపోయారంటే నమ్ము. ఇప్పటికీ నేనంటే పడి చస్తుంది!"

"అలాగా! ఇంకెంతమందిని చూసిపడిచస్తూందో!"

"రామకృష్ణా! తన్నుతాను."

మా వాడికి ఆగ్రహం వస్తే నన్ను పూర్తి పేరుతో పిలుస్తాడు. నేనేమైనా మాట్లాడితే వాడు కొట్టినా కొడతాడు. అందుచేత కిమన్నాస్తి!

"ఒరే అబ్బిగా!" అంటాడు, చిరునవ్వుతో. నేను మాట్లాడకుండా ఉంటే చాలు — వాడెక్కడ లేని ఉత్సాహాన్నీ పుంజుకుంటాడు.

"స్త్రీ మనస్తత్త్వం నాకు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదు."

నాకు ఒళ్ళు కంపరం పుడుతుంది వాడు తనకు తాను డబ్బా వాయించుకోవడం విని. గర్వబోతు కాబట్టే అతనంటే నాకు చాలాకోపం.

నా భావాలను నాలోనే పదిలంగా దాచుకుని— "మామయ్యా! ఇంతమంది ఆడవాళ్ళను మోసం చెయ్యడానికి నీకు మనస్సెలా ఒప్పుతూంది?" అని అడిగేవాణ్ణి.

నరసింహులు నవ్వేవాడు. "మనస్సూ లేదు, మట్టిగడ్డలూ లేదు. అది నా హాబీ! అందులో ఉన్న ఆనందం నీ కెలా తెలుస్తుంది?"

అటువంటి మామయ్య ఇప్పుడిలా హటాత్తుగా పెళ్ళి ప్రకటించాడు. అందునా వితంతు వివాహం! ఈ మిస్టరీ ఏమిటో నాకు బోధపడటం లేదు. ఆలోచనలతో బుర్ర వేడెక్కింది. షవర్ క్రింద తల ఉంచి చల్లబడేటట్లు చేశాను. తొందరగా స్నానంచేసేసి, నీటుగా డ్రెస్ చేసుకుని టీ తాగి ఊరులో పడ్డాను. రోడ్డుమీద నడుస్తున్నప్పుడు కాస్త పరాకుగా నడవడమనేది నాకున్న దురలవాటు.

ఒక్కసారిగా వీపు ఛళ్ మనేసరికి ఊహాలోకం నుంచి ఊడి రోడ్డు మీదికి వచ్చాను. నా కళ్ళు నన్ను మోసం చెయ్యడం లేదు గదా? మందస్మిత వదనంతో నరసింహులు కనిపించాడు. చేతిలో ఎయిర్ బాగ్ ఉంది. ఇప్పుడే ట్రెయిన్ దిగి వస్తున్నట్లున్నాడు. అతని మేకప్‌లో వచ్చిన మార్పునుచూసి ఆశ్చర్యపడిపోయాను. ఎప్పుడూ బెల్‌బాటమ్స్‌లోనూ, టెరికాట్లలోనూ దర్శనమిచ్చే సదరు మామయ్య ఇప్పుడు గ్లాస్కో పంచె, సిల్కు లాల్చీలతో, గిరజాలు తిరిగిన జుత్తులో కవి కుమారుడులా ఉన్నాడు. అతగాడిలో వచ్చిన విశేషమైన మార్పు మరొకటి ఉంది. ఎల్లవేళలా ఎంతో జాగ్రత్తగా పోషించబడే నల్లటి పొడవాటి మీసాలు ఇప్పుడు మాయమైపోయాయి. ఆ ప్రదేశమంతా నున్నగా ఉండి, వాడి మొహానికి చాలా మార్పును పులిమింది! నేను నవ్వుతో

జయ దేవుని గీతం ఒకటి వినిపించాడు. పదాల్లోని మాధుర్యం కన్నా, కంఠంలోని మాధుర్యం గొప్పగా అనిపించింది.

"ఇంకో పాట" అన్నాను.

భగవంతునికి సంబంధించిన భజన గీతం ఒకటి వినిపించాడు.

"మీ కంఠం ఎక్కడో విన్నట్టుగా ఉంది."

శరత్ నవ్వి ఊరు కున్నాడు.

"సినిమా పాటలు ఏమీ రావా?"

"ఏ పాట పాడాలి?"

"ఏదైనా మీ కిష్టమైనది."

"తెలుగా, హిందీయా, లేక . . .''

"హిందీ."

"సినిమా పాటలపై నాకు సదభిప్రాయం లేదు, వర్మా!"

ఏమనాలో తెలియక ఊరు కున్నాను.

"ఇక వెళదామా?" శరత్ అనగానే లేచి నిల బడ్డాను.

"మిమ్మల్ని చాలా రోజులు జ్ఞాపకం పెట్టుకుంటాము, వర్మా!" అన్నాడు శరత్, నావైపు ఆదోలా చూస్తూ.

"మిమ్మల్ని నేను మరిచి పోలేను."

నామాటలు నాకే ఏదోబాధని నింపుకున్నట్టుగా వినిపించాయి. గుబురుగా ఉన్న చెట్లచాటు నించి బయటికి రాబోతున్నాను. మాకు పక్కనే ఉన్న రోడ్డు మీదినుంచి ముందు వైపు వెళుతూన్న గౌతమ్, వీణ కనిపించారు. వెంటనే నేను చెట్ల చాటుగా వెళ్ళి పోయాను. అంతే! నా వెనకనే ఉన్న శరత్‌ను వెళ్ళి తాకింది నాశరీరం.



పెళ్ళి చేసుకో నంటూ ఎంతోకాలంగా మొరాయించిన నువ్వు ఇప్పుడిలా ప్లేటు మార్చెయ్యడం ఆశ్చర్యం కలిగిస్తూంది!''

రసపుత్ర వీరుడులా నవ్వాడు. ''ఒరే అబ్బిగా! మొట్టమొదటిసారిగా ప్రేమంటే ఏమిటో శిరీష—అంటే ఆమె వద్ద తెలుసుకున్నాను. ఈ సారి నిజంగా ఆమెకు నా హృదయాన్ని ఇచ్చేశాను. నేనంటే శిరీషకు ప్రాణం. నాకు కూడా ఆమె డిటో! పెళ్ళిచేసుకుందాం అంది. రైటో అన్నాను!''

''శిరీషను గురించిన వివరాలు చెప్పు, మామయ్యా!''

''ఇంతవరకూ నే నంతటి అందకత్తెను ఎక్కడా చూడలేదు. ఆమెకు బాగా చిన్నతనంలోనే పెళ్ళి చేసేశారు పెద్దలు. ఈమె గారు కాపురానికి వెళ్ళవలసిన అవసరం లేకుండానే ఆ ముసలి మొగుడు కాస్తా హరీ అన్నాడు. అతని ఆస్తి శిరీషకు సంక్రమించింది. ఒక ముసలి తల్లి తప్ప నా అనేవాళ్ళు ఎవ్వరూ లేరు.''

''అదృష్టమంటే నీదేనోయ్, మామయ్యా!''

తెగమురిసిపోయాడు. ''ఒరేయ్, అల్లుడూ! నీకేమి కావాలో కోరుకోరా. ఇచ్చేస్తాను.'' దర్పంగా అన్నాడు, పూర్వకాలంలోని మహా రాజులా.

''మామయ్యా! ఆ మధ్య నువ్వు పేరు మార్చుకుంటాను, మంచి పేరొకటి చూడమని నాతో చెప్పావు—జ్ఞాపకముందా? పేరు ఆలోచించాను—పవన్ కుమార్!''

''అబ్బిగా! నేను పేరు మార్చుకోదలచ లేదు. నా పేరంటే శిరీషకు చాలా ఇష్టం!''

లోలోపల నవ్వుకున్నాను.

''ఏం కావాలో కోరరా?''

ఏం కోరను? ట్రాన్సిస్టర్ రేడియో కోరితే? మళ్ళీ మీసాలు తగిలించుకోమని ప్రార్థిస్తే? ఎన్సైక్లోపీడియా ... ఆ!

''మామయ్యోయ్! నాకు ఎన్సైక్లోపీడియా వాల్యూమ్స్ కొనిపెట్టు.''

''శాంక్షన్డ్. అయితే ఒక షరతు—నువ్వు మా ఊరు వచ్చి కాబోయే శ్రీమతిని చూసి, ఎలా ఉన్నదీ చెప్పాలి.''

''నేను రాను. చూడకుండానే ఆమెగారు ఎలా ఉంటుందీ నేను చెప్పగలను.''

''ఎలా ఉంటుంది?''

''ఏమీ బాగుండదు.''

''ఛట్! వచ్చి చూడు. నీ కళ్ళకు ఉన్న పొరలు విడిపోతాయి!''

''నేను రాను. ఎలాంటి వాళ్ళు నీకు నచ్చుతారో నాకు తెలుసు.'' వాడు ఉడికి పోయాడు. ''రామకృష్ణా! నువ్వు రాక తప్పదు. లేకపోతే, నీ కాళ్ళూ, చేతులూ కట్టి తీసుకుపోతాను.'' నరసింహులు మామయ్య ఘటికుడు. అన్నంత పనీ చేశాడు!

* * *

''వీడు రామకృష్ణ—నా అల్లుడు! కథలూ అవీ వ్రాస్తాడని చెప్పానే? వీడే. ప్రేమ కథలు మా బాగా వ్రాస్తాడులే!'' అంటూ నన్ను పరిచయం చేశాడు.

నేను నిజమైన సౌందర్యాన్ని శిరీష వద్ద చూశాను. అసలైన అందానికి ఆమె నమూనా. ఈసారి మామయ్య సెలక్షన్ అమోఘంగా ఉంది.

నేను పరవశత్వంతో సోఫాకు అంటుకుపోయాను. సౌందర్యం మానవుణ్ణి విభ్రాంతుణ్ణి చేస్తుంది కాబోలు! అందమైన పెద్ద కళ్ళతో నా వంక చూసింది. హిమాలయా పర్వతంమీది మంచు గడ్డలా కరిగిపోతున్నట్లు ఫీలయ్యాను. ఓహ్! ఎటువంటి చూపది? చంద్రమండలం విరిగి పడినట్లు అనిపించింది. నరాలు తెగిపోయి రక్తం జిమ్మున చిమ్ముతున్న భ్రాంతి కలిగింది.

నన్నూ, నా కథలనూ తెగ పొగిడేశాడు నరసింహులు. ఆమె వద్ద ఒక అర గంట సేపు. చిరునవ్వుతో అంతా వింది. శిరీష వంటి అందమైన అంత అందాన్ని నేనెక్కడా చూడలేదు'' అన్నాను. ఎందుకనో నా కళ్ళలో నీళ్ళు నిలిచాయి. మామయ్య కళ్ళలో విజయగర్వం మెరిసింది.

* * *

నేను మామయ్యా వాళ్ళ ఊరుకు వచ్చి రెండు రోజులు గడిచింది. ఈ రెండు రోజులూ మా ఊరు వెళ్ళనివ్వకుండా బలవంతంగా ఆపేశాడు నరసింహులు. మూడవనాడు సాయంకాలం వీధి అరుగుమీద కూర్చుని వచ్చే పోయే మనుషుల్ని చూస్తూన్నాను. బాకీ ఏదో వసూలు చేసుకువస్తానని ఎక్కడికో వెళ్ళాడు నరసింహులు.

## ద్వైతం

ఓ మల్లీ!
గుండియ పాదులో ప్రేమామృతంలో పెరిగిన నా మల్లీ!
నీ కళ్ళలో
సర్వ ప్రాణుల జీవ సత్త్వపు చైతన్యస్ఫూర్తిని చూచాను
ఒక్కొక్కసారి—
నీరవ నిశ్చల అంధకార జగత్తులోని నిరాసక్త చిత్రాన్ని
చూచాను ఒక్కొక్క మాటు—
ఏది నిజమని నమ్మను!

నీ ముఖంలో
ఉషఃకాలపు బంగారు ఎండకు సగం విరిసిన
పూల బెడగును చూచాను—
సంధ్యారుణ కాంతి ముక్తాయంలో జగాన్ని
చీకటికి బలి చేస్తున్న నీడల వంచనా
నేను చూచాను—
వీటిలో దేన్ని నిజంగా స్వీకరించేది!

నీ ప్రేమలోని ఈ వ్యక్తావ్యక్తాలు
ఇష్టాయిష్టాలు - వెలుగు చీకట్ల
సూక్ష్మ రేఖల్ని కొలవటానికి అశక్తుడినైన
నన్ను
వెనుదిరగమని ఆజ్ఞాపిస్తావా
నిలవమని శాసిస్తావా
ముందడుగు వేయను అనుమతిస్తావా
ఈ ద్వైతానికి అంతం ఎప్పుడు?

- డా॥ సుందరం

పన్నీరు బుడ్డిలోనుంచి చిరునవ్వే పన్నీరుగా పొంగి నన్నూ, నా హృదయాన్నీ తడిపి వేసింది. ఇటువంటి మధుర క్షణాలు ప్రసాదించినందుకు దైవానికి నేను కృతజ్ఞుణ్ణి. ఆమె క్రీగంటి చూపులు నా గుండెను అమృతంలో ముంచుతున్నాయి. మామయ్యాలో ఎలా బయటికి వెళ్ళానో నాకే తెలియదు.

''ఏరా! ఎలా ఉంది శిరీష?''

''నువ్వు గొప్ప అదృష్టవంతుడివి, మామయ్యా! నిన్నెలా అభినందించాలో తెలియకుండా ఉంది.''

గోధూళివేళ ఏడెనిమిదేళ్ళ కుర్రవాడు ఒకడు వచ్చి చిన్న చీటీ ఇచ్చి వెళ్ళిపోయాడు. కుతూహలంగా చీటీ చూశాను. విభ్రాంతి కలిగింది. రెండవసారి చదివాను, కళ్ళు నులుముకుని. మనస్సులో బాధ పొడచూపింది. మూడవసారి చదివాను. హృదయం ఆనందంతో గంతులు వేసింది.

తొందరగా నా బాగ్ తీసుకుని ప్రయాణమయ్యాను. మళ్ళా నరసింహులు మామయ్య పెళ్ళి వాయిదా పడింది—పాపం! *